## కొత్త అగ్రిమెంట్‌తోనే ప్రతిపాదనల అమలు

- అద్దె బస్సుల యజమానుల సమస్యలపై చర్చిస్తాం
- మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం అమలుకు సహకరించండి
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): ఆర్టీసీ అద్దె బస్సుల యాజమానులతో ఇప్పటికే చేసుకున్న 10 సంవత్సరాల ఒప్పందం ప్రకారమే ప్రభుత్వం ముందుకెళ్తుందని, కొత్త అగ్రిమెంట్ సమయంలోనే కొత్త ప్రతిపాదనలను స్వీకరిస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో అద్దెబస్సుల యజమానులతో మంత్రి సమావేశమయ్యారు. ప్రస్తుతం కిలోమీటర్‌కు ఇస్తున్న రూ.35కు అదనంగా మరో రూ.2 పెంచాలని, తమ బస్సులపై పడుతున్న భారాన్ని పరిష్కరించాలని అద్దె బస్సుల యజమానులు ఈ సందర్భంగా మంత్రిని కోరారు. దీంతో మంత్రి పైవిధంగా స్పందించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై అద్దె బస్సుల యజమానులు సహకరించాలని కోరారు. కేఎంపీఎల్‌పై ఆర్టీసీ కమిటీలో చర్చిస్తామని మంత్రి తెలిపారు. ఇతర సమస్యలపై నాలుగైదు రోజుల్లో సమావేశానికి పిలుస్తామని వారికి తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా త్వరలో మరిన్ని కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. సమావేశంలో అద్దెబస్సుల యజమానుల సంఘం అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాత ఒప్పందాలకు కొత్త మెరుగులు

మొదటిపేజీ తరువాయి...

పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులకు రాష్ట్రం తరపున నేతృత్వం వహించి పెద్ద ఎత్తున పెట్టుబడులు సాధించిన విషయం తెలిసిందే. పలు దఫాల చర్చల అనంతరం అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఇప్పుడు దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఎంవోయూలు చేసుకొన్న అనేక కంపెనీలతో కేసీఆర్ పాలనలోనే చర్చలు జరిగాయని, గతంలోనే పెట్టుబడుల ప్రకటనలు చేశాయని చెప్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో పెట్టుబడులకు ముందుకొచ్చి అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొన్న పలు కంపెనీలతోనే రాష్ట్ర సర్కారు మళ్లీ ఎంవోయులు కుదుర్చుకొన్నట్టు విమర్శలు వస్తున్నా యి. ఇలాంటి కంపెనీల వివరాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గతంలో వచ్చిన పెట్టుబడులనే తాము సాధించామని చెప్పుకొనేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా చేస్తున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### అదానీకి నాడు ఎర్రజెండా.. నేడు ఎర్ర తివాచీ

బడా పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ తెలంగాణలో కాలుమోపేందుకు పదేండ్లుగా అనేక రకాల ప్రయత్నాలు చేశారు. కానీ కేసీఆర్ పాలనలో ఆ అవకాశం ఇవ్వలేదు. ఇతర కార్పొరేట్లతో పోల్చితే అదానీ వ్యాపారశైలి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఒక్క రూపాయి పెట్టి రూ.10 లాభం పొందాలనే తరహాలో తహతహలాడుతుంటారని మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి. ఈ క్రమంలో అనేక నిబంధనలను ఉల్లంఘిస్తుంటారని, కేంద్ర సంస్థలను మేనేజ్ చేసి తప్పించుకుంటారనే విమర్శలు ఉన్నాయి. ఆయనకు కేంద్ర పెద్దల అండ ఉండటం వల్లే ఇది సాధ్యమవుతున్నదనే విమర్శలు ఉన్నాయి. అదానీపై శ్రీలంక మంత్రి చేసిన ఆరోపణలు, ఇందులో ప్రధాని మోదీని ప్రస్తావించడం వంటివి దేశాన్ని ఓ కుదుపు కుదిపాయి. అదానీ గ్రూప్ మోసాలకు పాల్పడిందంటూ ఏకంగా 'హిండెన్‌బర్గ్' నివేదిక బయటకు వచ్చి మార్కెట్‌ను కుప్పకూల్చింది. దీనిపై దేశవ్యాప్తంగా నిరసనలు, పార్లమెంట్ ప్రతిష్టంభన.. ఇలా భారీస్థాయిలో పోరాటాలు జరిగాయి. పైగా అదానీ పెట్టుబడులు ఎక్కడ ప్రారంభమైనా.. చివరికి అది రాష్ట్ర ప్రభుత్వం మోటర్లకు మీటర్లు పెట్టే వరకే వెళ్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇలాంటి అనుమానాస్పద పరిణామాల నేపథ్యంలో అదానీ ఎంత ప్రయత్నించినా మాజీ సీ ఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం ఎక్కడా అవకాశం ఇవ్వలేదు. చర్చలకు కంపెనీ ప్రతినిధులు వచ్చినప్పుడు మర్యాదలు చేసి పంపడం మినహా, వారికి పెట్టుబడులకు అనుమతి ఇవ్వలేదు. అలాంటి అదానీ కంపెనీతో ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకొన్నది. ఓవైపు ఢిల్లీలో తిడుతూ.. మరోవైపు హైదరాబాద్‌లో పెట్టుబడులకు ఎలా అనుమతి ఇస్తారంటూ ప్రజల నుంచి ప్రశ్నల వర్షం కురుస్తున్నది. రేవంత్‌రెడ్డి సీఎం కాగానే అదానీ కుమారుడు హైదరాబాద్‌కు వచ్చి ఆయన్ను కలువడం, దావోస్‌లో ఎంవోయూ కుదుర్చుకోవడంపై మండిపడుతున్నారు. ఢిల్లీస్థాయిలో అదానీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తుంటే.. రాష్ట్రంలో అదానీని పెట్టుబడులకు ఆహ్వానించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ

ఈ సంస్థ తెలంగాణలో రూ.9వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు దావోస్‌లో సీఎం రేవంత్ సమక్షంలో ఈ నెల 17న ఎంవోయూ కుదుర్చుకొన్నది. ఈ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెడతామని 2022లోనే ప్రకటించింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 1,500 మెగావాట్ల సామర్థ్యంతో హైడ్రో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టును 'కుమ్రం భీం పంప్ స్టోరేజ్ ప్రాజెక్టు' పేరుతో ఏర్పాటు చేస్తామని చెప్పింది. 2022 ఏప్రిల్ 22న ప్రగతిభవన్‌లో పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్‌తో సంస్థ ప్రతినిధులు ఒప్పందం చేసుకొన్నారు. నిరుడు జనవరి 13న నాటి పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ముంబైలో జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ సీఎండీ సజ్జన్ జిందాల్‌తో సమావేశమై, పెట్టుబడులపై చర్చించారు. 'తెలంగాణకు పెట్టుబడులు తెచ్చేందుకు కేటీఆర్ చేస్తున్న కృషికి, తపనకు ముంబైలో తమ మధ్య జరిగిన సమావేశమే నిదర్శనం' అని జిందాల్ స్వయంగా ట్వీట్ కూడా చేశారు.

### వెబ్‌వర్క్స్

ఈ సంస్థ రూ.5,200 కోట్లతో ఎంవోయూ కుదుర్చుకొన్నదని కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా ప్రకటించుకొన్నది. వాస్తవానికి హైదరాబాద్‌లో వెబ్‌వర్క్స్ ఇప్పటికే డాటా సెంటర్‌ను ఏర్పాటు చేసింది. డాటా సెంటర్ ఏర్పాటుకు 2022 సెప్టెంబర్ 3న అప్పటి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొన్నది. 'తెలంగాణలో డాటా సెంటర్స్ పాలసీ మా కంపెనీ కార్యకలాపాలు విస్తరించడానికి అద్భుతంగా సహాయం చేస్తున్నది' అని కంపెనీ సీఈవో నిఖిల్ అప్పట్లో పేర్కొన్నారు. మొదటి దశను వెబ్‌వర్క్స్-ఐరన్ మౌంటెయిన్ సంయుక్తంగా నిరుడు మేలో ప్రారంభించాయి. త్వరలో విస్తరణ ప్రణాళిక ప్రకటిస్తామని చెప్పాయి. తాజాగా డాటా సెంటర్ ఏర్పాటుకు ఎంవోయూ కుదుర్చుకొన్నది.

### గోద్రెజ్ ఆగ్రోవెట్

ఈ సంస్థ తెలంగాణలో రూ.270 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్టు, ఈ మేరకు దావోస్ వేదికగా ఎంవోయూ కుదిరిందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే.. గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ ఇప్పటికే ఖమ్మంలో రూ.300 కోట్లతో పామాయిల్ ప్లాంటు ఏర్పాటుకు బీఆర్‌ఎస్ సర్కారుతో ఒప్పందం చేసుకొన్నది. ప్లాంట్ నిర్మాణానికి నిరుడు సెప్టెంబర్ 30న అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. దీనికే పరిమితం కాబోమని, డెయిరీ, ఫార్మా, ఫర్నిచర్, రియల్ ఎస్టేట్, రిటైల్, ఫ్యాక్టరీ, జంతువుల దాణా, పర్సనల్ కేర్ ఉత్పత్తుల విభాగాల్లోకి విస్తరిస్తామని అప్పట్లోనే కంపెనీ ప్రతినిధులు చెప్పారు. సీఎం రేవంత్ ఈ నెల 9న గోద్రెజ్ సంస్థ ప్రతినిధులను సచివాలయానికి పిలిపించుకొన్నారు. పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించినట్టు ప్రకటించారు. తాజాగా దావోస్‌లో ఎంవోయూ కుదుర్చుకొన్నారు.

### ఓ9 సొల్యూషన్స్

ఈ సంస్థ ప్రకటన సైతం ఇదే తరహా. తెలంగాణలో ఇప్పటికే ఆ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తున్నది. నిరుడు ఆగస్టు 28న సంస్థ సీఈవో చక్రి గొట్టెముక్కలతో నాటి మంత్రి కేటీఆర్ అమెరికాలోని చికాగోలో సమావేశం అయ్యారు. చర్చల అనంతరం హైదరాబాద్‌లో తమ ఆర్ అండ్ డీ కార్యకలాపాలను విస్తరిస్తామని ఓ9 సొల్యూషన్స్ ప్రకటించింది. ఈ మేరకు తాజాగా దావోస్‌లో ఒప్పందం చేసుకొన్నది. సప్లై చైన్ స్కిల్స్ అకాడమీ ఏర్పాటుకు ముందుకొచ్చింది.

## నిర్మాణ రంగానికి 'సర్వర్' స్ట్రోక్

- రెండు రోజులుగా నిలిచిన నిర్మాణ అనుమతులు
- ఉక్కిరిబిక్కిరవుతున్న రియల్టర్లు, భవన యజమానులు

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 19 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రెండు రోజులుగా రియల్టర్లు, భూ యజమానులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తమ నూతన భవన నిర్మాణాలకు అనుమతులు రాక సతమతమవుతున్నారు. టీఎస్‌బీపాస్‌లో ఆన్‌లైన్ సర్వర్ సాంకేతిక సమస్యలను ఎదుర్కొంటుండటంతో భవన నిర్మాణాల అనుమతులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఎవరు వెబ్‌సైట్‌ను సందర్శించినా సర్వర్ అండర్ మెయింటెనెన్స్ అన్న సమాధానం వస్తున్నది. దీంతో వినియోగదారులు ల్యాండ్ యూజ్ సర్టిఫికెట్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల కోసం పడిగాపులు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సేవలకు అంతరాయం ఏర్పడటంతో అధికారులు సైతం రెండు రోజులుగా దరఖాస్తుదారుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తలలు పట్టుకుంటున్నారు. సర్వర్ బ్యాకప్‌లో పెట్టామని.. ఈ ప్రక్రియ ఒక్కరోజులో పూర్తవుతుందని భావించినప్పటికీ 2 రోజులు తీసుకుందని.. శనివారం నుంచి టీఎస్‌బీపాస్ సేవలు కొనసాగుతాయని అధికారులు చెప్పారు. 2 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏతోపాటు అన్ని మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో నిర్మాణ అనుమతులు పూర్తిగా నిలిచిపోవడంతో బిల్డర్లు, యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.


**OFFICE OF THE RECOVERY OFFICER -I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)**
**1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001**

**DEMAND NOTICE**

**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 ANO RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

RC/677 /2018 21-12-2023

**Union Bank of India (e-Corporation Bank)**
**Versus**
**Kardas Ramesh Babu And Others**

**To**
**(CD 1) Kardas Ramesh Babu S/o. Late K. Satyanarayana,** MIG No.30(2-30), APHB Colony, Medchal, Hyderabad, Ranga Reddy District-501401.
**(CD 2) Smt. Kardass Mangadevi. W/o. Late K. Satyanarayana,** MIG No.30(2-30), APHB Colony, Medchal, Hyderabad, Rangareddy District-501401.
**(CD 3) Mr.K. Prithvi Raj S/o Late K. Satyanarayana,** MIG No.30(2-30), APHB Colony, Medchal, Hyderabad, Ranga Reddy District-501401.
**(CD 4) Mr.Kardass Ramani D/o. Late K. Satyanarayana,** MIG No.30(2-30), APHB Colony, Medchal, Hyderabad, RR District-501401.
**(CD 5) Mrs. Kardas Ranjith D/o. Late K.Satyanarayana,** MIG No.30(2-30), APHB Colony, Medchal, Hyderabad, RR District-501401.
**(CD 6) Mr. Datrika Giri Babu S/o. Late Krishna,** House No.11-4, Near NH-7, Old Nagpur Road, Medchal, Hyderabad, Rangareddy District-501401.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/2597/2017 an amount of **Rs.36,55,002.50 ( Rupees Thirty Six Lakhs Fifty Five Thousands Two and Paise Fifty Only)** along with pendentellite and future interest @ 14 % Simple Interest Yearly w.e.f. 26.05.2018 till realization and costs of Rs.0 (Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **01/02/2024 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: **21/12/2023**

**Sd/- Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT-2)**


## రాష్ట్రవ్యాప్తంగా ఈవీ చార్జింగ్ స్టేషన్లు

- అన్ని జలాశయాలపై సోలార్ ప్రాజెక్టులు
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా అన్నిప్రాంతాల్లో విద్యుత్తు వాహనాల చార్జింగ్ స్టేషన్లు ఏర్పా టు చేయాలని టీఎస్ రెడ్కో అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. టీఎస్ రెడ్కో ఆధ్వర్యంలో అమలవుతున్న సోలార్, విండ్, స్మాల్ హైడ్రోపవర్, చెత్త నుంచి విద్యుత్తు తయారీ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సచివాలయంలో శుక్రవారం అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్షించారు. రాష్ట్రంలోని అన్ని జలాశయాలపై సోలార్ ప్రాజెక్టుల నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని భట్టి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. సోలార్, విండ్, హైడ్రోజన్, పంప్డ్ స్టోరేజ్ లాంటి పెండింగులో ఉన్న అన్ని టెక్నాలజీ పాలసీలపైన ఆయన చర్చించారు. మున్సిపల్ ప్రాంతాల్లో సేకరించిన చెత్త నుంచి కంప్రెస్డ్ బయోగ్యాస్, విద్యుత్తు తయారీ పనులు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలపై ఆరా తీశారు. రాష్ట్రంలో సౌర విద్యుదుత్పత్తి పెంపునకు గృహ వినియోగదారులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని ఆదేశించారు. ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లలో బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు ప్రతిపాదల గురించి టీఎస్ రెడ్కో వీసీ ఎండీ జానయ్య వివరించారు.

### భట్టి ఇంటికి దోమ తెరలకు టెండర్లు

ఉపముఖ్యమంత్రి అధికార నివాసం ప్రజాభవన్‌లో పలు సివిల్ పనుల కోసం రోడ్లు, భవనాల శాఖ టెండర్లు ఆహ్వానించింది. గతంలో ప్రగతి భవన్ పేరుతో ఉన్న ఈ భవంతి పేరును కాంగ్రెస్ అధికారం చేపట్టాక మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌గా మార్చింది. ఇక్కడి నివాస సముదాయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉంటున్నారు. ఈ ఇంటిలో మార్పులు, చేర్పులకు ఆర్‌అండ్‌బీ అధికారులు టెండర్లు పిలిచారు. సివిల్ పనులు, కిటికీలకు దోమతెరలు, బాత్రూంలకు సానిటరీ వేర్ సరఫరాకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు.

### బంగారు బాత్రూంలు ఉన్నయా మరి?

టెండర్ల ప్రకటనపై సోషల్ మీడియాలో నెటిజన్లు కాంగ్రెస్‌ను ఓ ఆటాడుకుంటున్నారు. బంగారు బాత్రూంలు ఉన్నాయని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్న నాయకులు ఇప్పుడు వాటి మరమ్మతులకు సాధారణ టెండర్లు ఎందుకు పిలిచారు? అని ప్రశ్నించారు.

## వ్యవసాయ యాంత్రీకరణకు సహకరించండి

- జర్మనీని కోరిన మంత్రి తుమ్మల
- పరస్పర సహకారంపై కాన్సులేట్ జనరల్‌తో చర్చలు



హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో వ్యవసాయ రంగ యాంత్రీకరణకు, ఫుడ్ ప్రాసెసింగ్, విత్తనరంగం బలోపేతానికి మద్దతునివ్వాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జర్మనీని కోరారు. సచివాలయంలో శుక్రవారం ఆయన చెన్నైలోని జర్మన్ కాన్సులేట్ జనరల్ మైఖేలా కుచ్లర్, హైదరాబాద్, చెన్నై జర్మన్ కాన్సులేట్ అమిత దేశాయ్, టర్కీ కాన్సులేట్ జనరల్ ఓర్హాన్ యాల్మాన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్మనీ యాంత్రీకరణకు ప్రసిద్ధి చెందిందని, అందువల్ల వ్యవసాయ యాంత్రీకరణలో తెలంగాణకు మద్దతివ్వాలని కోరారు. కార్మికుల కొరత, పెరిగిన కూలీల ఖర్చు కారణంగా నేటి వ్యవసాయానికి యాంత్రీకరణ చాలా ముఖ్యమైనదని అన్నారు. వరి, మక్కజొన్న వంటి ఉత్పత్తులను తెలంగాణ ప్రసిద్ధి చెందిందని.. ఇక్కడ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమను బలోపేతం చేయడానికి సహకారం, మద్దతు ఇవ్వాలని కోరారు.

## జీవవైవిధ్య పరిరక్షణకు పాటుపడాలి

- యువ పరిశోధకులు, శాస్త్రవేత్తలు ముందుకురావాలి
- అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ
- ముగిసిన జెడ్ఎస్ఐ, ఎన్‌బీఎఫ్‌జీఆర్ ఆధ్వర్యంలో జాతీయ వర్క్‌షాప్



బహుమతులను అందజేస్తున్న మంత్రి సురేఖ

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): జీవవైవిధ్య పరిరక్షణకు పాటుపడేలా యువ పరిశోధకులు, శాస్త్రవేత్తలు కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ కోరారు. పరిశోధకులు, శాస్త్రవేత్తలు తమ సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రభావవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని కొనియాడారు. హైదరాబాద్ మాదాపూర్‌లో శుక్రవారం జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జెడ్ఎస్ఐ), నేషనల్ బ్యూరో ఆఫ్ ఫిష్ జెనెటిక్ రిసోర్సెస్ (ఎన్‌బీఎఫ్‌జీఆర్) నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రూపొందించిన కవ్వాల్ టైగర్ రిజర్వ్ జంతుజాలం, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ జంతుజాలం పుస్తకాలను మంత్రి ఆవిష్కరించి, పలువురికి సర్టిఫికెట్లు, బహుమతులను అం దజేశారు. 'అడ్వాన్సెస్ ఇన్ ఫిష్ సిస్టమాటిక్స్-మార్ఫొలాజికల్, మాలిక్యులర్ అప్రోచెస్' అంశంపై ప్రసంగించారు.

## బడ్జెట్‌లో బీసీలకు 20 వేల కోట్లు కేటాయించాలి

- డిప్యూటీ సీఎం భట్టికి ఎంపీ ఆర్ కృష్ణయ్య వినతి

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): వచ్చే బడ్జెట్‌లో బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య కోరారు. శుక్రవారం సచివాలయంలో భట్టి విక్రమార్కను కలిసిన కృష్ణయ్య ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. బీసీలకు సబ్సిడీ రుణాల కోసం బీసీ కార్పొరేషన్‌కు రూ.4 వేల కోట్లు కేటాయించి, బీసీ బంధు పథకం ప్రవేశ పెట్టాలని, ఎంబీసీ కార్పొరేషన్‌కు రూ.2 వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తిచేశారు. 12 బీసీ కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో రూ.2 వేల కోట్లు కేటాయించాలని, ఉన్నత విద్యను అభ్యసించే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని కోరారు. పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు, స్కాలర్ షిప్‌లు పెంచాలని కోరారు. డిప్యూటీ సీఎంను కలిసినవారిలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, కోట్ల శ్రీనివాస్, పీ సుధాకర్, రేగుల మధుసూదన్, టీ రాజ్‌కుమార్, రాజేందర్, ఎం పృథ్వీగౌడ్, పల్లగొర్ల మోడిరాందేవ్, అశోక్ ఉన్నారు.

## కన్‌స్ట్రక్షన్ వర్సిటీని ఏర్పాటు చేస్తాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): న్యాక్‌కు సంబంధించిన భూములను పొందిన కొన్ని సంస్థలు పూర్తిగా కమర్షియల్ కార్యకలాపాలకు వినియోగిస్తూ సంస్థ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతున్నాయని, అలాంటి వాటిని సరి చేస్తామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం న్యాక్‌లో జరిగిన ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశంలో సీఎస్ శాంతికుమారితో కలిసి మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కన్‌స్ట్రక్షన్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటుచేసి, శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని వెల్లడించారు. కన్‌స్ట్రక్షన్ వర్సిటీ, జిల్లాల్లో స్కిల్ సెంటర్ల ఏర్పాటు, న్యాక్ భూముల రక్షణ, నిరుద్యోగుల ఉపాధి కల్పనపై విస్తృతంగా చర్చించారు.

### హజ్ యాత్రకు 11,195 దరఖాస్తులు

- త్వరలోనే డ్రా పద్ధతిలో ఎంపిక

హైదరాబాద్, జనవరి19 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది హజ్ యాత్రకు 11,195 దరఖాస్తులు వచ్చినట్టు మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ సయ్యద్ ఒమర్ జలీల్ తెలిపారు. వచ్చే నెలలో డ్రా పద్ధతిలో ఎంపిక చేస్తామని వెల్లడించారు. హజ్ యాత్ర-2024 ఏర్పాట్లు తదితర అంశాలపై శుక్రవారం సచివాలయంలో సెక్రటరీ జలీల్ సమీక్షించారు. డ్రా పద్ధతి ముగియగానే ప్రయాణ సంబంధిత ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మే లేదా జూన్‌లో యాత్ర ఉండవచ్చని తెలిపారు. అందుకు తగ్గ ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. సమావేశంలో హజ్‌కమిటీ ఏఈవో షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ అభివృద్ధికి థేమ్స్ ప్లాన్

మొదటిపేజీ తరువాయి...

ప్రాంతాలను పరిశీలించారు. అక్కడి అధికారులతో మాట్లాడి థేమ్స్ నదిని నిర్వహిస్తున్న తీరును, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేసిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. థేమ్స్ నది పాలక మండలి, పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ అధికారులు, నిపుణులతో దాదాపు మూడు గంటలపాటు చర్చలు జరిపారు. థేమ్స్ నదీ తీరం వెంట చేపట్టిన సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను కార్పొరేట్ అఫైర్స్ డైరెక్టర్ సియాన్ ఫోస్టర్, ఫోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ హెడ్ రాజ్ కెహల్ లీవీ సీఎంకు వివరించారు. హైదరాబాద్‌లో మూసీ నదిని పునరుజ్జీవింపజేసేందుకు చేస్తున్న అన్ని ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ హామీ ఇచ్చింది. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డి, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీ కలసి లండన్ షార్డ్‌ను సందర్శించారు. అక్కడి నుంచి లండన్ అర్బన్ లేఔట్‌ను, అక్కడి అభివృద్ధిని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, పురపాలకశాఖ కార్యదర్శి దాన కిషోర్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ఆమ్రాపాలీ, ఎస్ఈ వెం కటరమణ, ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ ప్రమోషన్స్ స్పెష ల్ సెక్రటరీ విష్ణు వర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### ప్రపంచ సమస్యలకు ప్రజాస్వామ్యమే పరిష్కారం

ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠపరచడం ద్వారా ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. భారత్, బ్రిటన్ మధ్య బలమైన ప్రజాస్వామ్య బంధం ఉన్నదని చెప్పారు. లండన్‌లో పర్యటిస్తున్న రేవంత్‌రెడ్డి చారిత్రక వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్‌లో భారతీయ మూలాలున్న బ్రిటిష్ పార్లమెంట్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ.. నేడు ప్రపంచం హింస, ఉగ్రవాదం, ప్రజా హక్కుల హరణ, ప్రజాస్వామ్యంపై దాడి వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని, ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠం చేయటం ద్వారానే వీటికి విరుగుడు సాధ్యమవుతుందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ ఎంచుకున్న సత్యం, అహింస, న్యాయ పోరాటమే భారత్‌కైనా, బ్రిటన్‌కైనా ఇప్పటికీ మార్గదర్శకం సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో లేబర్ పార్టీ ఎంపీ వీరేంద్రశర్మతో పాటు మరో ఏడుగురు ఎంపీలు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### దావోస్‌లో రూ.40,232 కోట్ల పెట్టుబడులు

సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన విజయవంతమైందని ప్రభుత్వం తెలిపింది. మొత్తం రూ.40,232 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలతో తెలంగాణ కొత్త రికార్డు నెలకొల్పిందని పేర్కొన్నది. ఈ సందర్భంగా తెలంగాణ బృందం సుమారు 200 సంస్థలతో సంప్రదింపులు జరిపినట్టు తెలిపింది.


**రక్షణ మంత్రిత్వ శాఖ**
**డిఫెన్స్ రీసెర్చ్ & డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్**
**డిఫెన్స్ మెటీరియల్స్ & స్టోర్స్ రీసెర్చ్ & డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (DMSRDE)**
**జి.టి.రోడ్, కాన్పూర్ - 208013.**

**రీసెర్చ్ అసోసియేట్ & జూనియర్ రీసెర్చ్ ఫెల్లోస్ ఉద్యోగానికి వాక్-ఇన్ ఇంటర్వ్యూ**

రెండు సంవత్సరాల కాలానికి దిగువ తెలిపిన విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు రీసెర్చ్ అసోసియేట్ షిప్ & జూనియర్ రీసెర్చ్ ఫెల్లోషిప్స్ ప్రదానం చేసేందుకు DMSRDE, కాన్పూర్‌లో వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించబడుతోంది.

| క్ర.సం. | ఫెల్లోషిప్ | ఫెల్లోషిప్ సంఖ్య | సబ్జెక్ట్/ విభాగం | విద్యార్హత | వాక్-ఇన్ ఇంటర్వ్యూ తేది & సమయం |
|---|---|---|---|---|---|
| 1 | రీసెర్చ్ అసోసియేట్‌షిప్ | 01(ఒకటి) | కెమిస్ట్రీ | గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి సంబంధిత విభాగంలో Ph.D లేదా తత్సమాన డిగ్రీ | **24-01-2024 (బుధవారం) 0900 గం.లు** |
| 2 | జూనియర్ రీసెర్చ్ ఫెల్లోషిప్ | 04 (నాలుగు) | కెమిస్ట్రీ/మెటీరియల్ సైన్స్/పాలిమర్ సైన్స్ | NET అర్హతతో పాటు మొదటి డివిజన్‌లో సంబంధిత విభాగం (బేసిక్ సైన్సెస్)లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ | |
| | | | కెమికల్ ఇంజినీరింగ్ లేదా టెక్నాలజీ/ మెటీరియల్ సైన్స్ & ఇంజినీరింగ్/పాలిమర్ ఇంజినీరింగ్ లేదా టెక్నాలజీ | NET/ GATE తో మొదటి డివిజన్‌లో సంబంధిత విభాగంలో ప్రొఫెషనల్ కోర్స్‌లో గ్రాడ్యుయేట్ డిగ్రీ (B.E./ B.Tech) లేదా గ్రాడ్యుయేట్ & పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి రెండింటిలో మొదటి డివిజన్‌లో సంబంధిత విభాగంలో ప్రొఫెషనల్ కోర్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ (ME / M.Tech) | |

**# ఖాళీల సంఖ్య** వాక్-ఇన్ ఇంటర్వ్యూ సమయంలో అవసరం మేరకు మార్చబడవచ్చు. తగిన అభ్యర్థి లభించని పక్షంలో, అట్టి ఖాళీ భర్తీచేయకుండా అలాగే ఉంచబడుతుంది.

**గరిష్ఠ వయస్సు:** ఇంటర్వ్యూ తేది నాటికి RAకి 35 సంవత్సరాలు మరియు JRFకి 28 సంవత్సరాలు (ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు 5 సంవత్సరాలు మరియు ఓబీసీ అభ్యర్థులకు 3 సంవత్సరాలు సడలింపు ఉంటుంది). అయితే, క్రీమి లేయర్‌లోని ఓబీసీ అభ్యర్థులు వయో సడలింపు కోసం అర్హులు కాజాలరు.

**ఫెల్లోషిప్ స్టైపెండ్:** RAకి నెలకు రూ.67,000/- మరియు JRFకి నెలకు రూ.37,000/- (1వ & 2వ సంవత్సరం)

మొదటి రెండు సంవత్సరాలకు రీయంబర్స్‌మెంట్ ప్రాతిపదికపై రీసెర్చ్ ఫెల్లోస్ మరియు రీసెర్చ్ అసోసియేట్స్‌కు వరుసగా గరిష్టంగా సంవత్సరానికి రూ.15,000/- & సంవత్సరానికి రూ. 20,000/- వరకు ఆకస్మిక నిధి ఇవ్వబడును. ఆకస్మిక నిధి తదుపరి సంవత్సరాలకు (JRF కు మాత్రమే) రూ. 20,000/-కు పెంచబడుతుంది. వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం HRAకు కూడా అర్హులగుదురు.

రీసెర్చ్ అసోసియేట్స్ మరియు జూనియర్ రీసెర్చ్ ఫెల్లోస్ DA, CCA, బోనస్, రిటైర్‌మెంట్ ప్రయోజనం మొ.వంటి కొన్ని రకాల ప్రయోజనాలకు అర్హులు కారు. అయితే, వారు క్యాంపస్‌లో అందుబాటులో ఉన్న MI రూం ఫెసిలిటీ ద్వారా సొంత వైద్య సదుపాయాల కొరకు మాత్రమే అర్హులగుదురు.

**ఫెల్లోషిప్/ అసోసియేట్‌షిప్ ప్రదానం అనునది తదుపరి DRDOలో ఉద్యోగం కొరకు అభ్యర్థులకు ఎటువంటి హక్కు కల్పించదు. తగిన అభ్యర్థులు లభించని పక్షంలో, ఏ అభ్యర్థిని ఎంపికచేయకుండా ఉండే హక్కు డైరెక్టర్, DMSRDE గారు కలిగి ఉన్నారు.**

పైన తెలిపిన విద్యార్హతలు కలిగిన ఆసక్తిగల అభ్యర్థులు తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్ మరియు యోగ్యతా పత్రాల జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేయాలనుకున్నటువంటి ఫెల్లోషిప్/ అసోసియేట్‌షిప్ పేరును స్పష్టంగా తెలియజేస్తూ బయో-డేటా (నమూనా జతపరచబడినది)తో పాటు పైన తెలిపిన తేది మరియు సమయాన **DMSRDE ట్రాన్సిట్ ఫెసిలిటీ (DRLM పులియా దగ్గర), DMSRDE, జి.టి.రోడ్, కాన్పూర్-208004** వద్ద వాక్-ఇన్ ఇంటర్వ్యూ కోసం హాజరు కావచ్చు. వారు అన్ని ఒరిజినల్ మార్క్ షీట్స్/ సర్టిఫికెట్స్/ యోగ్యతా పత్రాలు/ కమ్యూనిటీ సర్టిఫికెట్ (వర్తించినచో)/ GATE/ NET స్కోర్ కార్డ్ మరియు ఐడి రుజువు (ఓటర్ ఐడి/ ఆధార్ కార్డ్/ పాన్ కార్డ్/ డ్రైవింగ్ లైసెన్స్) కూడా తప్పక తీసుకురావాలి. ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ సంస్థలు/ స్వయంప్రతిపత్తి సంస్థలలో పనిచేస్తున్న అభ్యర్థులు తగిన విధానం ద్వారా దరఖాస్తు చేయవలెను.

**గమనిక:**
1. తమ Ph.D. పరిశోధన వ్యాసం దాఖలుచేసినటువంటి అభ్యర్థులు కూడా రీసెర్చ్ అసోసియేట్‌షిప్ కోసం వాక్-ఇన్ ఇంటర్వ్యూలో హాజరుకావచ్చు. అయితే, అభ్యర్థులు డిగ్రీ మరియు ప్రొవిజినల్ సర్టిఫికెట్ ప్రదానం చేయబడిన తర్వాత మాత్రమే రీసెర్చ్ అసోసియేట్‌షిప్ ప్రదానం చేయబడును.
2. ఓబీసీ కేటగిరి అని ఎక్కడైతే తెలియజేయబడిందో, దానర్థం అట్టి అభ్యర్థులు మాత్రమే క్రీమి లేయర్‌లో లేరని.
3. ఏదైనా విధంగా ప్రచారం చేయుట అనర్హతకు దారితీస్తుంది.

**డైరెక్టర్, DMSRDE, కాన్పూర్**

**దరఖాస్తు నమూనా**
**రీసెర్చ్ అసోసియేట్ షిప్/జూనియర్ రీసెర్చ్ ఫెల్లోషిప్ కొరకు దరఖాస్తు**

మీ పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్ అతికించండి

1. దరఖాస్తుదారు పేరు (పెద్ద అక్షరాలలో) :
2. తండ్రి పేరు :
3. తల్లి పేరు :
4. భార్య/భర్త పేరు (వర్తించినచో) :
5. లింగం : పురుషుడు/స్త్రీ/ట్రాన్స్‌జెండర్
6. కులం : జనరల్/ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ
7. పుట్టిన తేది (DD/MM/YYYY) :
8. వయస్సు (తేది నాటికి) : సం.లు నెలలు రోజులు
9. ప్రస్తుత చిరునామా మరియు పిన్‌కోడ్ :
10. శాశ్వత చిరునామా మరియు పిన్‌కోడ్ :
11. ఇ-మెయిల్ ఐడి /ప్రత్యామ్నాయ ఇ-మెయిల్ ఐడి :
12. మొబైల్ / ప్రత్యామ్నాయ మొబైల్ :
13. మతం :
14. జాతీయత :
15. విద్యార్హత (మెట్రిక్/10వ/HSC నుండి, స్వయం ధ్రువీకృత కాపీలు జతచేయాలి):

| | ఉత్తీర్ణత పొందిన తరగతి | సబ్జెక్ట్(లు) | బోర్డ్/యూనివర్సిటీ | ఉత్తీర్ణత సాధించిన నెల & సం. | డివిజన్/ తరగతి/గ్రేడ్ | పర్సంటేజ్ /CGPA |
|---|---|---|---|---|---|---|
| i | మెట్రిక్యులేషన్/తత్సమానం | | | | | |
| ii | ఇంటర్మీడియట్/తత్సమానం | | | | | |
| iii | B.Sc. | | | | | |
| iv | B.Tech. | | | | | |
| v | M.Sc./M.Tech. | | | | | |
| vi | Ph.D. | | | | | |

16. అనుభవం (అవసరమైతే పత్రాలు జతచేయాలి) :

| ఉద్యోగం/హోదా పేరు | ఆర్గనైజేషన్/డిపార్ట్‌మెంట్ పేరు | పనిచేసిన కాలం నుండి | పనిచేసిన కాలం వరకు | జాబ్ వివరాలు (క్లుప్తంగా) |
|---|---|---|---|---|
| | | | | |

17. UGC/CSIR/NET/GATE ఎగ్జామినేషన్ అర్హత సాధించారా: అవును/లేదు
అవును అయితే, వివరాలు తెలియజేయండి (రుజువు జతచేయాలి): రోల్ నం. సంవత్సరం స్కోర్ చెల్లుబాటు
18. మీరు ఏదైనా ప్రభుత్వ ఏజెన్సీ ద్వారా నియామక పరీక్ష నుండి ఎప్పుడైనా తొలగించబడినారా : అవును/లేదు
అవును అయితే, వివరాలు తెలియజేయండి:
19. డిక్లరేషన్ : పైన తెలిపిన వివరాలు నా యొక్క ఉత్తమ పరిజ్ఞానం మేరకు సరైనవని మరియు ఎట్టి సమాచారం దాచలేదని ఇందుమూలంగా తెలియజేస్తున్నాను. ఒకవేళ ఏ సమయంలోనైనా, ఏదైనా సమాచారాన్ని దాచినట్లు/వక్రీకరించినట్లు తెలిస్తే, ఏ విధమైన మందస్తు నోటీసు లేకుండా నా యొక్క ఫెల్లోషిప్‌ను వెంటనే రద్దుచేయగలరు. అవసరమైన విధంగా, అవసరమైనప్పుడు భారతదేశంలో ఎక్కడైనా నాకు అప్పగించిన కర్తవ్యాలను చేపట్టి, నిర్వహించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను.

ప్రదేశం & తేది: దరఖాస్తుదారు సంతకం

CBC - 10301/11/0149/2324